క్లుప్తంగా

రోడ్డు నిర్మించాలి



నర్సంపేట రూరల్ : ఇటుకాలపల్లి నుంచి దబ్బీర్‌పేట వరకు ఉన్న రోడ్డు గుంతలమయం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్డు నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా సమ్మయ్య అన్నారు. నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామకార్యదర్శి ఎస్కే అన్వర్, పెండ్యాల సారయ్య, శాఖ కార్యదర్శులు మంకాల శ్రీనివాస్, మొగిళి, సభ్యులు నీరటిబాల కొమురు, వార్డు సభ్యులు బుడికి రవి, సోములు, రవి, గోనెల మల్లారెడ్డి, ఆగారపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



సంగెం : మండల కేంద్రానికి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించి స్నేహబంధాన్ని చాటుకున్నారు. మాజీ ఉప సర్పంచ్ మాదినేని శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శ్రీనివాస్ బాల్య స్నేహితుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుండేటి రాజారాం తన అనుచరుల ద్వారా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మెట్టుపల్లి రమేష్, ఆగపాటి రాజు, మెట్టుపల్లి భాస్కర్, నాయకులు పులి సాంబయ్య, గుండేటి శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

4, 5తేదీల్లో శిక్షణ తరగతులు

నర్సంపేట : శంషాబాద్‌లో వికాస తరంగిణి సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని కో ఆర్డినేటర్లు కృష్ణారావు, రంగనాథస్వామి తెలిపారు. ఈ మేరకు వికాస తరంగిణి కార్యవర్గ సమావేశం పట్టణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4, 5తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ కలిగిన వారు తప్పక వెళ్లాలని సూచించారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



గీసుకొండ : మండలంలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాల 75వసంతాల ఉత్సవాల వాల్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఉత్సవాలు మార్చి 10నుంచి 12వ తేదీ వరకు ఉంటాయని ప్రధానోపాధ్యాయురాలు సుజాత, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గాదె దయాకర్, పాఠశాల యాజమాన్య కమిటీ కో ఆప్షన్ మెంబర్ కొక్కొండ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తిలింగం, రాంబాబు, వెంకటనారాయణ, మోహన్, సంతోష్, భిక్షపతి, వెంకటేష్, సమ్మయ్య, రాజు, పున్నం చందర్, వేణు, సదానందం, తదితరులు ఉన్నారు.

అన్నదానం



చెన్నారావుపేట : క్షణికావేశంలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవద్దని ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రవిచరణ్ తల్లిదండ్రులు ఎదురబోయిన వీరమల్లు-రేణుక కోరారు. కాగా తమ కుమారుడు మృతికి సంతాపంగా గురువారం విద్యార్థులకు అన్నదానం చేశారు. ముందుగా పాఠశాల ఆవరణలో నివాళులర్పించారు. కార్యక్రమంలో మహ్మద్ రఫీ, కంది కృష్ణ చైతన్యరెడ్డి, జక్క అశోక్, జున్నూతుల రాంరెడ్డి, నాయకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

చికిత్స పొందుతున్న విద్యార్థి మృతి



జశ్వంత్(ఫైల్)

వరంగల్ (పర్వతగిరి) : మండల కేంద్రానికి చెందిన రాయపురం జశ్వంత్(13) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఎస్సై దేవేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన రాయపురం రమేష్ శివరాత్రి రోజు తన భార్యను ద్విచక్ర వాహనంపై పర్వతాల శివాలయానికి తీసుకవెళ్లాలని కుమారుడు జశ్వంత్‌కు తెలిపాడు. అందుకు జశ్వంత్ నిరాకరించడంతో రమేష్ కుమారుడిని మందలించాడు. అదే రోజు జశ్వంత్ పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. జశ్వంత్ పర్వతగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు.

నర్సంపేట: అంబేద్కర్ సెంటర్‌లో నిరసన చేస్తున్న సీపీఐ నాయకులు



నల్లబెల్లి: నిరసన తెలియజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



చెన్నారావుపేట: లింగగిరిలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో..



ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్రం

గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కట్టెల పొయ్యి మీద వంట చేసి వినూత్న పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం పేదల ప్రజల నడ్డి విరుస్తోందని నినాదాలు చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచడం వల్ల ట్రాన్స్ పోర్టు చార్జీలు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని బీఆర్‌ఎస్, సీపీఐ నాయకులు హెచ్చరించారు.

\- సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట: అమరవీరుల స్తూపం వద్ద ఖాళీ సిలిండర్లతో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



నెక్కొండ : మాట్లాడుతున్న చెన్నకేశవులు



ఖానాపురం: బుధరావుపేటలో రాస్తారోకో చేస్తున్న నాయకులు



చెన్నారావుపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బీజేపీ నాయకుల సంబురాలు



బాణా సంచా కాల్చుతున్న బీజేపీ నాయకులు

నర్సంపేట : నాగాలాండ్, త్రిపురలో గురువారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో బీజేపీ భారీ మెజారిటీతో గెలుపొందింది. ఈ మేరకు నర్సంపేట పట్టణంలో బీజేపీ నాయకులు గురువారం రాత్రి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్తూపం వద్ద బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, బాల్నె జగన్, కొంపెల్లి రాజేందర్, కల్వచర్ల రామాంజనేయులు, మల్యాల సాంబమూర్తి, చిలువేరు రమేష్, కూనమల్ల పృథ్వీరాజ్, శీలం సత్యనారాయణగౌడ్, గూడూరు సందీప్, సామల ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

కేసు నమోదు

చెన్నారావుపేట : మండలంలోని ఎల్లాయగూడెం గ్రామానికి చెందిన శివకు వరంగల్ నగరానికి చెందిన గిన్నె రామ్ కమలాకర్ అనే వ్యక్తి కాకతీయ మెడికల్ కాలేజీలో ఉద్యోగం ఇప్పిస్తానని మూడు నెలల క్రితం రూ.60 వేలు తీసుకున్నాడు. ఉద్యోగం ఏమైందని అడిగితే మరో రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు రామ్ కమలాకర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు.

మంగళవారిపేటలో మట్టి దందా

ఖానాపురం : మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన మంగళవారిపేటలో మట్టి దందా జోరుగా సాగుతోంది. గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా మట్టి దందాకు పాల్పడుతున్నాడు. ఏజెన్సీ ప్రాంతంలో కుంటలు, పట్టాలు లేని భూముల్లో మట్టి దందాను రాత్రి, పగలు తేడా లేకుండా తరలించి సొమ్ము చేసుకుంటున్నాడు. ఇదేంటని ప్రశ్నించిన వారిపై ఎదురు తిరుగుతూ దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మట్టి దందాను అడ్డుకోవాల్సిన అధికారులు తమకేమి పట్టింపు లేనట్లు వ్యవహరిస్తున్నారు. బీఆర్‌ఎస్ నాయకుడికి నిబంధనలు వర్తించవా అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి దందాపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



కుంటలో మట్టి తీస్తున్న పొక్లెయినర్

అభివృద్ధి పనుల్లో అలసత్వం వద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

ఎమ్మెల్యే అరూరి రమేష్

వరంగల్ (పర్వతగిరి) : మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు అలసత్వం చేయొద్దని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సూచించారు. ఈ మేరకు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులతో హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బానోత్ సింగ్‌లాల్, ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్, తహసీల్దార్ కోమి, ఎస్సై దేవేందర్, ఏఓ ప్రశాంత్‌కుమార్, పీఆర్ ఏఈ కవిత, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, మాజీ జెడ్పీటీసీలు మేడిశెట్టి రాములు, పంతులు, నారాయణరావు, జితేందర్‌రెడ్డి, యుగేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం కేసీఆర్

రాష్ట్రంలోని నిరుపేద వర్గాలకు ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఈ మేరకు పర్వతగిరి ఎంపీడీఓ కార్యాలయంలో 49మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు పేద ప్రజలకు ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



రాయపర్తి : లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

పరామర్శ

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాయపురం రమేష్ కుమారుడు జస్వంత్ మృతి చెందాడు. ఈ సందర్భంగా జస్వంత్ మృతదేహంపై వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేష్ గురువారం పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు

రాయపర్తి : ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కేశవాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్‌తో కలిసి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీడీఓ జి.కిషన్, ఎంపీఓ రామ్మోహన్, పూస మధు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, చిన్నాల రాజబాబు, గబ్బెట యాకయ్య, కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను వినియోగించుకోవాలి



నర్సంపేట రూరల్: గురిజాలలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ



చెన్నారావుపేట: ప్రారంభిస్తున్న సర్పంచ్ అరుణ

నర్సంపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ గోడిశాల మమతసదానందం అన్నారు. నర్సంపేట మండలంలోని గురిజాల రైతువేదికలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్, ఎంపీటీసీ బండారు శ్రీలత ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. 18సంవత్సరాలు పైబడి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకొని అద్దాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ముదురు కోమల, పంచాయతీ కార్యదర్శి రాజమౌళి, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : కంటి వెలుగును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అంగోత్ అరుణ వీరాసింగ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ధర్మతండా పంచాయతీలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ పృథ్వీరాజ్, బాబు, ఆఫీసర్ శోభన్, వెంకట్‌రెడ్డి, ఏఎన్‌ఎం కాంతి, సరిత, ఆశ వర్కర్ సాలమ్మ, రమ, కమల తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య ప్రణాళికపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్‌బీఎం ట్రెయినర్ శ్రీనివాసరావు

వరంగల్ (పర్వతగిరి) : పారిశుద్ధ్య ప్రణాళిక కోసం గ్రామ ఎంపికపై మండల స్థాయి అవగాహన సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కమలపంతులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఎం ట్రెయినర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామాలకు వచ్చిన బృందంతో సర్వే చేసి గుర్తించిన, చేపట్టాల్సిన పనుల ప్రణాళిక పూర్తి చేస్తారని తెలిపారు. మండలంలో ఎంపిక చేసిన గ్రామాన్ని సామాజిక చిత్ర పటం వేయడానికి పంచాయతీ కార్యదర్శి రెండు కేజీల ముగ్గు, ఐదు రకాల రంగులు సమకూర్చాల్సి ఉంటుందని తెలిపారు. పారిశుద్ధ్య ప్రణాళికకు సంబంధించిన ఏ కార్యక్రమం చేపట్టిన ఫొటోలు తీసి మండల, జిల్లా అధికారులకు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అమ్మినా, కొన్నా చర్యలు



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ మల్లారెడ్డి

గీసుకొండ : పేదలకు ఇస్తున్న రేషన్ బియ్యం అమ్మిన, కొనుగోలు చేసిన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామసభలో తీర్మానించారు. జాతీయ ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లిలో గురువారం సాధారణ గ్రామ సభ నిర్వహించారు. ఈ మేరకు సర్పంచ్ గోనె మల్లారెడ్డి గ్రామ సభలో ప్రజలతో చర్చించి, రేషన్ బియ్యం అమ్మినా, కొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. రేషన్ బియ్యం విక్రయిస్తే వారి రేషన్‌కార్డును రద్దు చేసి అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదం శ్రీలత, వార్డు మెంబర్లు,కో ఆప్షన్ సభ్యులు, ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్ల విక్రయాలు

నర్సంపేట : నర్సంపేట పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారు. అక్రమ ప్లాట్ల అమ్మకాలతో మున్సిపల్‌కు ఆదాయం రాకుండా పోతుంది. అనుమతి లేని ప్లాట్లను కొనుగోలు చేసిన వారికి భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురు కానున్నాయి. నర్సంపేట పట్టణం నుంచి నెక్కొండ రోడ్డు, వరంగల్ రోడ్డు, మహబూబాబాద్ రోడ్డు వెంట జరుగుతున్న ఈ అక్రమ దందాపై గతంలో జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి హద్దు రాళ్లను తొలగించి కొంత అడ్డుకట్ట వేసిన, మళ్లీ అక్రమ లే అవుట్‌ల ప్రక్రియ కొనసాగుతుంది. ఇటీవల నర్సంపేటకు వచ్చిన కలెక్టర్‌కు కొంత మంది ఫిర్యాదు చేయడంతో చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించడంతో కొన్ని చోట్ల హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

అసైన్డ్ భూముల్లో యథేచ్ఛగా..

మున్సిపల్ పరిధిలో 111, 702 సర్వే నంబర్లలో సుమారు 880ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. రెండు సంవత్సరాలుగా అసైన్డ్ భూముల్లో ప్లాట్లను ఏర్పాటు చేసి అమ్మకాలను చేపడుతున్నారు. ప్రస్తుతం నర్సంపేట నుంచి మల్లంపల్లి వెళ్లే హైవేకు ఇరువైపులా అక్రమ ప్లాట్ల విక్రయాలు జోరందుకున్నాయి. హైవే వెంట ఎకరానికి మూడేళ్ల క్రితం రూ.3లక్షలు ఉంటే ప్రస్తుతం రూ.4కోట్ల మేర ధర పలుకుతోంది. అడ్డుకోవాల్సిన అధికారులకు మామూళ్లు ముట్టచెప్పి అక్రమ వ్యాపారులు యథేచ్ఛగా ప్లాట్లను విక్రయిస్తున్నారని ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ముగిసిన మహిళల క్రీడోత్సవాలు



నర్సంపేట: ముగ్గులను పరిశీలిస్తున్న జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న



చెన్నారావుపేట : ముగింపు క్రీడా వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు



దుగ్గొండి: పోటీలో ముగ్గు వేస్తున్న యువతి



ఖానాపురం : ముగ్గులు వేస్తున్న మహిళలు

నర్సంపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రీడలు గురువారం మండల స్థాయిలో ముగిశాయి. తిరిగి 4, 5వ తేదీల్లో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో డివిజన్ స్థాయి గేమ్స్ నిర్వహించనున్నారు. పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో జరుగుతున్న క్రీడలను జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పరిశీలించారు.

చెన్నారావుపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జాగృతి హైస్కూల్‌లో నిర్వహించిన క్రీడలు గురువారం ముగిశాయి. ఈ మేరకు క్రీడా నిర్వాహకులు కంది కృష్ణచైతన్యరెడ్డి, ఏపీఎం ఈశ్వర్‌లు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పెద్ది, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఏకేపీ అధికారులు, ప్రజాప్రతినిధుల, నాయకుల సహకారంతో క్రీడా పోటీలను విజయవంతం అయ్యాయన్నారు. ఈ పోటీలలో కబడ్డీలో 32 టీంలు, ఖోఖోలో 28 టీంలు పాల్గొన్నాయి. గెలుపొందిన టీంలు నర్సంపేటలో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దంపతులు, క్రీడా ప్రాంగణం అందించిన జాగృతి హైస్కూల్ కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, బీఆర్‌ఎస్ నాయకులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు, ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, ఏపీఎం ఈశ్వర్, బీఆర్‌ఎస్ మండల విభాగం మండల అధ్యక్షురాలు రాజులపాటి ఉమాదేవి అశోక్, పీఈటీలు సుధాకర్, నర్సింహరాములు, రవిందర్, విక్రమ్, కమల, మండల సమాఖ్య అధ్యక్షురాలు హైమ, సీసీలు , సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. పోటీలను ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, ఏపీఎం కందిక సుధాకర్‌ల ఆధ్వర్యంలో పరిశీలించారు.

దుగ్గొండి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మహిళా క్రీడోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ మేరకు విజేతలకు జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ తోకల నర్సింహారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



దాడుల్లో పాల్గొన్న పోలీసులు

నెక్కొండ : మండలంలోని చర్లతండా శివారులో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళీధర్, ఎక్సైజ్ సీఐ రాజసమ్మయ్య, నెక్కొండ సీఐ హథీరాం నాయక్ పర్యవేక్షణలో దాడులు నిర్వహించారు. గుడుంబా తయారు చేస్తున్న ముగ్గురు నుంచి 1,000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల గుడుంబా స్వాధీనం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.